



తల్లి చెంతకు..!!

బై.. బై.. గణేశా..!



● కుమార్‌పేటలో భక్త'జనం'



● ఎడ్లబండి తరివెళ్తూ..



● నృత్యాలు చేస్తున్న చిన్నారులు

వినాయక నవరాత్రుల్లో.. ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుల ప్రతిమలు గంగమ్మ ఒడికి చేరుకున్నాయి. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక వినాయక చౌక్‌లోని సరస్వతీ శిశు మందిర్‌లో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్‌లు పాల్గొన్నారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి శోభయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన భరత నాట్యం, కళానృత్యాలు, కోలాటం పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.జిల్లా కేంద్రంలో సుమారుగా 450 విగ్రహాలు ఊరేగింపుగా పెన్ గంగా నదికి తరలాయి.



● వినాయక్ చౌక్‌లో హిందూ సమాజ్ ఉత్సవ కమిటీ వినాయకుడికి హారతులు అందిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే



● శోభాయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్న యువత

ఆదిలాబాద్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రత్యేక రూట్లలో వినాయక విగ్రహాలను డప్పువాయిద్యాల నడుమ నృత్యాలు చేస్తూ శోభాయాత్రగా తరలించారు. బోథ్ నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లావ్యాప్తంగా వాడవాడల్లో లంబోదరుడి పూజలతో పురవీధులన్నీ భక్తుల భక్తి పారవశ్యంతో.. భజన కీర్తనలతో, ప్రత్యేక పూజాది కార్యక్రమాలతో సందడిగా మారాయి.

గంగమ్మ ఒడికి గణనాథులు

భక్తుల సందడి..

వినాయక విగ్రహాల శోభాయాత్రతో జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధులన్నీ భక్తులతో సందడి గా మారి కనిపించాయి. ప్రతియేటా వినాయక విగ్రహాల శోభాయాత్రను జిల్లాలో ఘనంగా నిర్వహిస్తారు. దీంతో చుట్టు పక్కల గ్రామాలు, మండలాల నుంచి జనం జిల్లా కేంద్రానికి భారీగా తరలిరావడంతో పట్టణవీధులన్నీ రద్దీగా మారాయి. నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించే ముందు వేలాది మంది లంబోదరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే

(తరువాయి 6వ పేజీలో....)



● వినాయక్ చౌక్‌లో పోలీసుల బందోబస్తు

- జిల్లా వ్యాప్తంగా భక్తులతో సందడిగా మారిన ప్రధాన వీధులు
- శోభాయాత్రను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీలు
- గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు
- పోలీసు బందోబస్తు నడుమ కొనసాగిన ప్రతిమల ఊరేగింపు



మంత్రి సీతక్కకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కంది

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి : మంత్రి సీతక్క

● ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు

ఆదిలాబాద్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నేతలు పని చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రజాసేవ భవన్‌ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్ రెడ్డి సీతక్కను ఘన స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కతో కంది శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జిల్లా రాజకీయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, స్థానిక ఎన్నికలు, తదితర విషయాలపై చర్చించినట్లు తెలిపారు. ఇందులో డీఎస్పీ జీవన్‌రెడ్డి, జీసీసీ చైర్మన్ కోట్నాక్ తిరుపతి, ఆత్రంసుగుణ, కాంగ్రెస్ నేతలు గిమ్మసంతోష్, డేరాకృష్ణారెడ్డి, లోకప్రవీణ్‌రెడ్డి, రావులసోమన్నయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

● రాష్ట్ర ఇన్‌చార్జిని కలిసిన శ్రీనివాస్‌రెడ్డి

ఆదిలాబాద్ టౌన్: తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మహారాష్ట్ర వార్ధాలో గల సేవాగ్రామ్‌లో పర్యటించగ.. ఆమెను నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆమెతో కలిసి చర్చించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్న కందిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.



భీంపూర్‌లో పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న అదనపు జిల్లా వైద్యాధికారి మనోహర్

వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : కుడిమెత

భీంపూర్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): వర్ష కాలంలో వచ్చే వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు వైద్యాధికారి మెస్రం మనోహర్ సూచించారు. ఆయన భీంపూర్ మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని శనివారం ఆయన సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. ఆయనతో మండల వైద్యాధికారి నికిల్ రాజ్,ఆరోగ్య విస్తీరణ అధికారీ లింగంపల్లి జ్ఞానేశ్వర్,సిబ్బంది మేషు,శ్రీకాంత్ రెడ్డి,నవీజ,విష్ణు కుమార్ తదితరులున్నారు.

ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి ఆస్పత్రి పరిధిలోని మామిడిగూడ సబ్ సెంటర్‌లోని వన్వాట్ ఆశ్రమ స్కూల్‌లో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వరాజ్ 79 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి జ్వరం ఉన్న ముగ్గురికి రక్తపుతాలు తీసి ర్యాపిడ్ టెస్ట్ పంపించారు. మిగిలిన పిల్లలకు సర్ది, జలుబు, దగ్గు, ఉన్నవారికి మందులు ఇచ్చామని తెలిపారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి హెల్త్ సూపర్‌వైజర్ సుభాష్ పిల్లలకు అవగాహన కల్పించారు. హెల్త్ అసిస్టెంట్స్ ఇందుబాయి, పవార్ ప్రేమ్ సింగ్, ఆశా సుమిత్ర, పాఠశాల హెచ్‌ఎం వెంటటేశ్వర్ రావు, స్కూల్ సిబ్బంది నారాయన్, కిషన్, లింగన్న, స్కూల్ ఏఎన్‌ఎం సుశీల, విద్యార్థులు పాల్గొన్నారు.



భారీ వర్షాలకు దెబ్బతిన కల్వర్టును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ప్రభుత్వం వెంటనే రైతులకు నష్ట పరిహారం అందించాలి : ఎమ్మెల్యే

తలమడుగు, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరారు. శనివారం మండలంలోని పల్లి(బి) గ్రామంలో గణేష్ నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏకదంతా గణేష్ మండల్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపతిని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ వర్షాల కారణ రైతులు పంటలు నష్టపోయారన్నారు. పంటలు నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి రూ.25 వేలు అందించాలని కోరారు. అదేవిధంగా కొంతమంది రైతు పొలాల్లో ఇసుక మేటలు, రాళ్లదిబ్బలు ఏర్పడ్డాయని వారికి అదనంగా ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలన్నారు. అంతకుముందు భారీ వర్షాలకు దేవాపూర్, వెంకటాద్రి చెరువు పొర్లు మత్తడి పొంగడంతో దేవాపూర్ బరంపూర్ గ్రామాల మధ్యన ఉన్న కల్వర్టు పక్కన రహదారి మరమ్మతులను దగ్గరుండి పరిశీలించారు. పల్లి(బి) గ్రామంలోని శబరిమాత ఆలయంలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో ఏకదంతా గణేష్ మండల్ అధ్యక్షుడు సట్ల మల్లేష్, కటకం శ్రీనివాస్, ఓం ప్రకాష్, బి.రమేష్, అశోక్, అధికార ప్రతినిధి కిరణ్, మండల అధ్యక్షుడు వెంకటేష్, సుదర్శన్ రెడ్డి, కేదారేశ్వర్ రెడ్డి, అభిరామ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా డీజేల ఏర్పాటు

● తలమడుగులో రెండు డీజేలు సీజ్ ● కేసు నమోదు : ఆదిలాబాద్ రూరల్ సీఐ ఫణిందర్ ● నిబంధనలు పాటించాల్సిందే...

తలమడుగు, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు నియమ నిబంధనకు లోబడి సౌండ్ బాక్స్‌ను ఏర్పాటు చేయాలని, అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని రూరల్ సీఐ కె.ఫణిదర్ తెలిపారు. శుక్రవారం మండలం సుంకిడి గ్రామంలో మహారాష్ట్ర నుంచి నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చేలా డీజే తీసుకువచ్చి, అదేవిధంగా లేజర్ లైట్లను ఏర్పాటు చేసినందుకు గాను డీజేను, వాహనాన్ని సీజ్ చేసి తలమడుగు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని, అదేవిధంగా కోడద్ గ్రామం నందు నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ శబ్దం వచ్చేలా ఎక్కువ బాక్సులను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగినందుకుగాను డీజే యజమానులు, ఆపరేటర్లపై రెండు గ్రామాలలో రెండు కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. వీరిద్దరూ సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా ప్రజలకు ఇబ్బందులు కలిగేలా అధిక శబ్దం వచ్చే విధంగా డీజేలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గణపతి మండపాల వద్ద ఎలాంటి డీజేలకు అనుమతి లేదని అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తలమడుగు ఎస్‌ఐ డి. రాధిక, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



● పోలీస్ స్టేషన్‌కు తరలించిన డీజే బాక్సులు, వాహనాలు

● డీజే శబ్దానికి గుండెపోటు

బోథ్: సోనాల మండల కేంద్రంలోని ఓ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి డీజే శబ్దానికి గుండెపోటుకు గురయ్యారు. శుక్రవారం రాత్రి ఆయన ఇంటి ముందు నుంచి భారీ శబ్దాలతో డీజే వెళ్తుతుండటంతో ఆయన గుండె పోటుకు గురయ్యారు. వెంటనే కుటుంబీకులు ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

అమెరికా పత్తికి వ్యతిరేకంగా ఆందోళన

● కేంద్రం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి : సీపీఎం

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమెరికా పత్తికి వ్యతిరేకంగా స్థానిక బస్టాండ్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అమెరికా అమెరికా పత్తిని దహనం చేసి నిరసన తెలిపారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ.... అమెరికా నుంచి జీరో టారీఫ్‌తో పత్తి ఎగుమతి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవలిని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల దేశంలోని రైతాంగం ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి వస్తుందిని అన్నారు. ఆదిలాబాద్‌లో ఆసియా ఖండంలోనే అత్యంత నాణ్యమైన పత్తి అని, అలాంటి రైతులు భవిష్యత్తులో పత్తిని గిట్టుబాటు ధరలకు అమ్ముకోలేక అప్పుల పాలై పత్తి పంటను పండించడమే మానేస్తారని అన్నారు. ఆదిలాబాద్ మార్కెట్ పత్తి పంటనే ప్రధాన ఆధారమని, రైతులు దివాలా తీస్తే అనివార్యంగా దీని ప్రభావం అన్ని రంగాల మీద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు, పూసం సచిన్, అన్నమొల్ల కిరణ్, సీపీఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న ఆర్.మంజుల, ఆర్.సురేందర్, నెల్ల స్వామి ఆత్రం కిష్టన్న, తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్ ఎదుట నిరసన తెలుపుతున్న నేతలు

ఓటరు జాబితాలో తప్పులుంటే చెప్పండి

● తాంసి మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ
● పలుచోట్ల డ్రాఫ్ట్ ఓటర్ లిస్టుల ఏర్పాటు

తాంసి రూరల్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు గాని, సరిదిద్దులు గాని ఉంటే తెలియజేయాలని మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని ఆయా గ్రామాలలో గ్రామాలలో ఆయన పోలింగ్ పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 జాబితాలో పేరు లేకుంటే వెంటనే సమాచారం అందించాలని కోరారు.



తలమడుగులో ఓటర్ లిస్టులను పరిశీలిస్తున్న ఎంపీడీవో శంకర్

ఉట్నూర్: మండలంలోని మండల ప్రాదేశిక నియోజకవర్గాలు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గం ఓటరు ముసాయిదా జాబితా ప్రకటించడం జరిగిందని ఎంపీడీవో రాంప్రసాద్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీటీసీ, జడ్‌పీటీసీ స్థానాలకు సంబంధించి ముసాయిదా ఓటరు జాబితా, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా లను ప్రదర్శించడం జరిగిందన్నారు. దీనిపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈనెల 8 లోపు తెలియజేయాలన్నారు. సోమవారం అన్ని రాజకీయ పక్షాలతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.

తలమడుగు: త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా డ్రాఫ్టన్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో శంకర్ తెలిపారు. గ్రామ పంచాయతీలో ప్రదర్శించడం జరుగుతుందని, కావున ఇట్టి ఓటర్ లిస్టు పోలింగ్ స్టేషన్ వారీగా ఓటర్లు తమ ఓటును పరిశీలించుకోవాలని కోరారు. అదేవిధంగా తలమడుగు మండలంలో 29 గ్రామ పంచాయతీలగాను 57 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతులు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం, వికలాంగుల ఓటర్లకు ర్యాంపింగ్ తదితరు ఏర్పాటు చేశామన్నారు. మండలంలో దాదాపు 27 వేల 840 ఓటర్లు ఉన్నారన్నారు. ఇందులో ఎంపీఓ వినోద్ కుమార్, మండల పరిషత్ సిబ్బంది నాగేష్ రెడ్డి, రాజ్ కుమార్, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.



ఉట్నూర్‌లో స్థానిక సంస్థల ఓటర్ లిస్టులు ప్రకటిస్తున్న అధికారులు

బోథ్: బోథ్, సోనాల మండల కేంద్రాలలో శనివారం బోథ్, సోనాల ఎంపీడీవోలు రమేష్ దుర్గం రాజేశ్వర్, ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికల ఓటర్ జాబితా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం మండల కార్యాలయాల్లో ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాకుండా సమావేశానికి వచ్చేవారు అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా ఇవ్వాలని వారు ఈ సందర్భంగా కోరారు.



తొడసం కైలాష్ ను అభినందిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

ఆదివాసీ ఉపాధ్యాయుడి సేవలు అభిందనీయం

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ బిడ్డ తొడసం కైలాష్ టీచర్ వృత్తిలో ఉంటూ తనలోని కళకు మెరుగులు దిద్దడం అభినందనీయమని, ఆయన ప్రతిభను గుర్తింపుగా రాష్ట్రపతి అభినందనలు అందుకోవడంతో పాటు.. భారత ప్రధాని సైతం మన్ కీ బాత్ కార్యక్రమంలో తొడసం కైలాష్ గొప్పతనాన్ని వివరించారని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. వాఘాపూర్ గ్రామానికి చెందిన తొడసం కైలాష్ తన స్వహస్తాలతో మహాభారతాన్ని గోండి భాషలో అనువదించడమే కాకుండా 360 పాటలను ఆదివాసీ సంస్కృతిక భాషలో లిఖించి జిల్లాకే గర్వకారంగా నిలిచారన్నారు. తొడసం కైలాష్‌తోపాటు వారి కుటుంబ సభ్యులను వారి నివాసంలో కలిసి రామన్న అభినందించారు. శాలువాలతో సన్మానించించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాజన్న, పవన్ నాయక్, కలీం, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆదివాసీ నాయకుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

ఉట్నూర్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి) మండల కేంద్రంలోని కొమురం భీమ్ కాంప్లెక్స్‌లో కొమురం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మాజీ ఎంపీ సోయం బాపురావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావుల చిత్ర పటాలకు క్షీరాభిషేకం నిర్వహించామని రాజ్ గోండు సేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విషంరావ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెడ్మ కొద్దు తెలిపారు. ఇందులో మెస్రం షేష నారాయణ్, పూర్కా గజానంద్, డివిజన్ గౌరవ అధ్యక్షుడు, వైస్ ప్రెసిడెంట్ గుడిపెల్లి భీమన్న, ఉట్నూర్ మండల అధ్యక్షుడు ఆత్రం వెంకట్, ఆత్రం కాశీరం, తదితరులు పాల్గొన్నారు.

● రాజ్‌గోండ్ సేవా సమితి ఆధ్వర్యంలో..

బోథ్: మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద శనివారం రాజ్ గుండు సేవాసమితి ఆధ్వర్యంలో మాజీ ఎంపీ స్వయం బాబురావు, ఎమ్మెల్యే తెలగం వెంకట్రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వలస లంబాడీలను ఎస్టీలుగా గుర్తించవద్దని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజ్ గోండు సేవాసమితి డివిజన్ అధ్యక్షులు ధ్రువ విశ్వేశ్వరరావు, మండల అధ్యక్షుడు కనక అమృతరావు, పాట్నాపూర్ బాబేర సార్ మేడిలు, భీమ్రావు, అడవి గంగారం, ఉపాధ్యక్షుడు రమేష్, తదితరులున్నారు.

పలుచోట్ల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

● ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా గురు పూజోత్సవం

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలో ప్రైవేట్ టీచర్ల సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా... కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక ఎస్టీయూ భవన్ లో ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ట్రస్మా ఆధ్వర్యంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ముఖ్య అతిథులతో కలిసి రాష్ట్ర ట్రస్మా అధ్యక్షులు శివరాత్రి యాదగిరి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ మేరకు కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉందని, వారు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 55శాతం విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థల్లోనే చదువుకుంటున్నారని, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాల పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించడంలో ప్రైవేట్ స్కూల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పవన్ రావు , సెక్రటరీ ఆదినాథ్, ట్రెజరర్ పటాస్కర్, అడ్వైజర్ పురుషోత్తం, కరస్పాండెంట్ రమణ స్వామి, హమీర్, రామకృష్ణ, షబ్బీర్, ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

ఉట్నూర్: ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా వికాసం ప్రత్యేక పాఠశాలలో బోధిస్తున్నటువంటి ప్రత్యేక ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్ రాథోడ్ వికాస్ ఘనంగా సన్మానించారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు పాఠాలు బోధించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఐటీడీఏ పరిధిలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా వికాసం పాఠశాల ప్రిన్సిపల్ వికాస్ ని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూ గుప్తా, ఎమ్మెల్యే బొజ్జు పటేల్, డీడీ జాదవ్ అంబాజీ , పరిపాలనాధికారి వేణుమాధవ్ రెడ్డి సన్మానించారు.



ఆదిలాబాద్‌లో ప్రైవేటు ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల శంకర్

తలమడుగు: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో 10 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి శాలువ, సర్టిఫికెట్, మెమెంటోతో సత్కరించడం జరిగిందని మండల విద్యాధికారి వెంకట్‌రావు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని వెంకట్ రావ్ కోరారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీనివాస్, గోపీకృష్ణ, నర్సయ్య, ప్రఫుల్ చంద్ రెడ్డి, నారాయణ, ఎస్‌వో అర్చన, ఎంఆర్‌సీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భీంపూర్: మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురు పూజోత్సవంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సందర్భంగా మండల నూతన ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన కరంజి(టి) హెచ్‌ఎం రాధాకృష్ణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. మండల, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు సునంద, స్వప్న, భూమన్న, మహేందర్, సత్యనారాయణ, లక్ష్మీకాంత్, సప్తగిరి, సురేందర్, హన్మండ్లు, రవీందర్, జ్యోతి లను సన్మానించారు. పదవీ బాధ్యతలు చేపట్టిన ఎంఈవో ఉపాధ్యాయుల సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహేష్, శ్రీకాంత్, సురేందర్, హన్మండ్లు, విలాస్, రాజేశ్వర్, ఉపాధ్యాయ యూనియన్ ప్రతినిధులు సాయిరి శ్రీకాంత్, గంపల ప్రభాకర్, శివారెడ్డి, రాజు, శ్రీనివాస్ తదితరులున్నారు.

బోథ్: సోనాల మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న శ్రీనివాస్, పి.ప్రతాప్, బోథ్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయుడు భూమన్నలను సన్మానించారు. సోనాల మండల కేంద్రంలో గ్రామ మాజీ సర్పంచ్ సదానందం, ఏఐసీసీ రాష్ట్ర విచారణ కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ తో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోథ్‌లో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వేరువేరుగా ఏర్పడిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న వారు దేశానికి ఉత్తమ పౌరులను అందించాలని కోరారు. అవార్డులను అందుకోవడంతో ఉపాధ్యాయులపై మరింత బాధ్యత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలాగే, బోథ్ మండల కేంద్రంలోని వేదం పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న భార జ్యోతికి ప్రైవేట్ పాఠశాలల తస్మా ఆధ్వర్యంలో శనివారం ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకుంది. అదిలాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే తస్మా రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.



నృత్యం చేస్తున్న చిన్నారులు



పెన్ గంగలో లంబోదరుడి నిమజ్జనం

బై.. బై.. గణేశా..!!

(5వ పేజీ తరువాయి...)

పలు వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజల ఆకలి, దప్పికను తీర్చేందుకు శోభాయాత్రగా వెళ్లే మార్గాలలో పలు స్వచ్ఛంద సంస్థలు, దాతలు, వ్యాపా ర సంస్థల యజమానులు భక్తులకు మజ్జిగా, పులిహోర, నీటి సదుపాయాన్ని కల్పించారు.

నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు

వినాయక విగ్రహాలన్ని నిమజ్జనం చేసేందుకు జిల్లా సరిహద్దుల్లోని పెన్‌గంగానదితో పాటు చాందా(టి) వాగు వద్ద ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. 11 రోజుల పాటు పూజలందుకున్న గణేష్ విగ్రహాల నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వినాయక విగ్రహాలను తరలించే వాహనాలను ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు. జాతీయ రహదారిపై వరుస క్రమంలో పెన్‌గంగాకు విగ్రహాలను తరలించారు. నిమజ్జనానికి కావాల్సిన క్రేన్లు, మున్సిపల్ సిబ్బందిని సైతం అందుబాటులో ఉంచారు. ప్రధాన వీధుల గుండా గణేష్ శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించారు. పెన్ గంగా నదిలో వరద నీటి ప్రవాహం ఉండడంతో అటువైపు ఎవరినీ వెళ్లనివ్వకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

పోలీసుల గట్టి బందోబస్తు

వినాయక నిమజ్జన కార్యక్రమానికి పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. సుమారుగా 600 మంది పోలీసులు గణేష్ నిమజ్జన బందోబస్తు విధుల్లో పాల్గొన్నారు. 350 సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘాను సారించా రు. జిల్లాకేంద్రాన్ని 8 సెక్టార్లు, 8 క్లస్టర్లు, 23 పికెట్స్, రూఫ్‌టాప్ బందోబస్తు, హైవే పెట్రోలింగ్‌ను ఏర్పాటు చేశారు. మొత్తం ఇద్దరు సీఐలు, 15మంది బృందంతో రెండు స్ట్రైకింగ్ ఫోర్స్‌లను ఏర్పాటు చేశారు. మరో రెండు సివిల్ డ్రెస్ పోలీసు బృందాలను నియమించారు. జిల్లాకేంద్రంలోని పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు కమాండ్ కంట్రోల్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎస్పీ వినాయక విగ్రహాల శోభాయాత్రను ఎప్పటికప్పుడు పరిశీలించారు. జిల్లాకేంద్రంలోని పలు మార్గాలలో ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. వినాయక విగ్రహాలు, ఊరేగింపుగా వెళ్లే మార్గాలలో పూర్తిగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

డీజేలకు నో పర్మిషన్..

అతి ధ్వనులతో ప్రజలను ఇబ్బందుల పాలు చేసే డీజేలకు పోలీసులు ఈ సారి అనుమతులు ఇవ్వలేదు. అలాగే లేజర్ లైట్లకు, పేపర్‌సెల్ యంత్రాలకు అనుమతులు లేవని తెలిపారు. నిబంధనలకు లోబడి ఉన్న మండపాలకు రెండు బాక్సులకు మాత్రమే అనుమతులు ఇచ్చారు. అనుమతులు తీసుకోకుండా డీజేలను ఏర్పాటు చేసిన పలువురు నిర్వాహకులపై కేసులు నమోదు చేసి డీజే బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఎక్కువగా డప్పుచప్పుళ్లు, బ్యాండ్ మేళాలతో గణనాథులను పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈ నిమజ్జన వేడుకకు జిల్లా అధికార యంత్రాంగంతో పాటు జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ శోభాయాత్ర అశోక్‌రోడ్డు మీదుగా అంబేద్కర్ చౌక్‌లో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే హారతి పూజా కార్యక్రమంతో ముగుస్తుంది. అనంతరం పెన్‌గంగా, చాందా వాగులో భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పశు వైద్య సిబ్బంది నియామకానికి కృషి

బోథ్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): సోనాల మండల కేంద్రంలో ఉన్న పశువైద్యశాలలో వైద్య సిబ్బందిని నియమించి పశు వైద్యం అందే విధంగా తనవంతు కృషి చేస్తానని ఏఐసీసీ రాష్ట్ర విచారణ విభాగ్ కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను జిల్లా పశువైద్యాధికారి రామారావుతో ఫోన్‌లో వివరించారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని సూచించారు. రెండు సంవత్సరాల కాలంగా రెగ్యులర్ స్టాఫ్ లేకపోవడంతో పశు వైద్యం కరువైందని అవసరమైతే పశువర్ధక శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్న, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్, పట్టణ అధ్యక్షులు సి. అనిల్, పీఏసీఎస్ డైరెక్టర్ ఎల్. పోశెట్టి, బీసీ సెల్ మండల అధ్యక్షులు భోజన్న, మాజీ సర్పంచ్ వినోద్, అమృతరావ్, సుదర్శన్, హర్యామన్ రావు, మహేందర్, కడప ప్రకాష్, సి. సుధీర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని వద్ద గాజుల పండుగ

బోథ్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శివ భక్త మార్కండేయ ఆలయం వద్ద శనివారం మహిళలు గాజుల పండుగ కున్నారు స్నేహానికి బంధుత్వానికి మారుపేరుగా గాజుల పండుగను జరుపుకుంటున్నారు.

'రైతులకు యూరియా ఇప్పించండి'

బోథ్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): ప్రజలపై జీఎస్టీ బారం మోపింది కేంద్రంలో ఉన్న ప్రస్తుత ప్రభుత్వమేనని ఇప్పుడు తగ్గించామంటూ సంబరాలు చేసుకోవడం సరైనది కాదని మొదట రైతులకు యూరియా

సాంప్రదాయబద్ధంగా కోలాటాలతో నిమజ్జనం



బోథ్‌లో కోలాటాల మధ్య గణనాథుడిని నిమజ్జనం



కప్పర్లలో నిమజ్జనానికి తరలివెళ్తున్న ఘనపయ్య

బోథ్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): శబ్ద కాలుష్యం లేకుండా డీజేలను వాడకుండా మండల కేంద్రంలోని లోకమాన్య తిలక్ గణేష్ మండపం వారు శనివారం తమ గణనాథుడిని నిమజ్జనం గావించారు. మహిళలు కోలాటం వేస్తూ ముందుకు సాగుతూ వెంట గణనాథుడిని తీసుకువెళ్లారు. చూసిన వారంతా గణనాథుని నిమజ్జనం ఆదర్శవంతంగా ఉందని పేర్కొన్నారు.

తాంసి రూరల్: మండలంలోని కప్పర్ల గ్రామంలో శనివారం సాయంత్రం చడి చప్పుడు కాకుండా మహాగణపతి నిమజ్జనాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన డప్పులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటిసారిగా ఆలయంలో ప్రతిష్ఠించిన గణపతిని గ్రామస్థులు, మహిళలు మంగళహారతులు, పూలు చల్లుతూ ఈ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఎంపీటీసీ కౌడాలా మహేందర్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

ఆదిలాబాద్ టౌన్: ఆదిలాబాద్ టౌన్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక నిమజ్జనం వేడుకలు ఘనంగా సాగాయి. ఎస్పీ అఖిల్ మహాజన్ కార్యక్రమంలో పాల్గొని గణ నాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు ఆయనను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో పాత్రికేయులు దేవేందర్, సుధాకర్, రవి, సురేష్, సుభాష్, వినోద్, ప్రవీణ్, రాకేష్, రాజేశ్వర్, వెంకటేష్, పసుపుల స్వామి పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలోని రెడ్డి గణేష్ మండలి వారు శనివారం లడ్డు వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో బోథ్‌కు చెందిన వెల్మ

'సాయినగర్ కాలనీ అభివృద్ధికి నిధులు ఇవ్వండి'

బోథ్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం సమీపంలో నూతనంగా ఏర్పాటైన సాయినగర్ కాలనీ అభివృద్ధి కోసం రూ.50 లక్షలు మంజూరు ఇవ్వాలని బోథ్ మాజీ జడ్పీటీసీ రాజనాల సంధ్యారాణి కలెక్టర్‌కు శనివారం విన్నవించారు. వరద ఉధృతి వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని ఆమె వివరించారు.

'జీఎస్టీ తగ్గింపు హర్షణీయం'

మామడ, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : నిత్యావసర సరుకులపై జీఎస్టీ తగ్గించడం హర్షణీయమని బీజేపీ మామడ మండల అధ్యక్షుడు బి. రంజిత్ అన్నారు. దేశ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సుస్థిర పాలనలో అన్ని వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు కోండ్ర రాజారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట రమణ, నాయకులు నరేష్, సురేందర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

యూత్ ఆధ్వర్యంలో అధికారులకు సన్మానం

సారంగాపూర్ , సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కౌట్ల(బీ) గ్రామానికి చెందిన రెడ్డియూత్ ఆధ్వర్యంలో ఎంపీడీవో లక్ష్మీకాంతారావులతో పాటు అధికారులకు శాలువాలతో సన్మానించి మెమోంట్‌లను అందజేశారు. సన్మానకార్యక్రమంలో యూత్ సంఘాల నాయకులు అట్లా మైపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శివారెడ్డి ఉన్నారు.

'రైతులకు అండగా ఉంటాం'


బాసర, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కిర్గుల్(కే)లో వర్షాభావ ప్రభావం వల్ల రైతులు నష్టపోయిన పంటను మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావుపటేల్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి నష్టాన్ని తెలుసుకున్నారు. ఆందోళన చెందవద్దని ప్రభుత్వం ద్వారా అన్ని విధుల రైతులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మడైరెక్టర్ వెంకట్ రావుపటేల్, పీసోల శ్రీనివాస్, రావుల పోతన్న, జంగం రమేష్, ఎం. రమేష్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులతో సమావేశం

ముథోల్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ముథోల్ ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండల విద్యాధికారి రమణారెడ్డి స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల్లో పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించడం గురించి చర్చించారు. సమావేశంలో పాఠశాలల్లో పాటించాల్సిన ఆరు ముఖ్యమైన అంశాలపై ప్రధానోపాధ్యాయులకు వివరించారు. తాగు నీరు, టాయిలెట్స్, సబ్బుతో చేతులు కడుక్కోవడం, ప్రవర్తన మార్పు, సామర్థ్యం నిర్మాణం, పాఠశాల నిర్వహణ, జీవిత కార్యకలాపాలు సమావేశంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమవంతు సహకారాన్ని అందించడానికి సుముఖత వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్రెయిన్‌డెడ్ యువకుడి అవయవదానం

లక్ష్మణచాంద, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన భీమ రమేష్ (28) దుబాయ్‌లో రోడ్డుప్రమాదానికి గురై బ్రెయిన్‌డెడ్ (జీవచ్ఛవం) అయ్యాడు. ఆయన మృతదేహం స్వగ్రామం చేరడంతో శనివారం అంత్యక్రియలు పూర్తిచేశారు. గ్రామస్థులు తెలిపిన



భీమ రమేష్ (ఫైల్)

వివరాల ప్రకారం భీమ రమేష్ కొంత కాలంగా దుబాయ్ వెళ్లి ఉపాధి పొందుతున్నాడు. కొన్నిరోజుల క్రితం లేబర్ పనిముగించుకొని ట్రక్కులో తాను ఉంటున్న ప్రాంతానికి వస్తుండగా బ్రిడ్జికి ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అతనిని అక్కడి ఎంఎంఎస్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. కానీ ఏ మాత్రం నయం కాక రమేష్ గత నెల ఆగస్టు 25న అదే ఆసుపత్రిలో బ్రెయిన్ డెడ్ అయ్యాడు. నలుగురికి ప్రాణదానం చేయాలనే ఉద్దేశ్యంతో ఆయన అవయవాలను దానం చేయటానికి కుటుంబ సభ్యులు అంగీకరించినందున దుబాయ్‌లోని ఆసుపత్రి వారు తీసుకున్నారు. ఈ అవయవాలను నలుగురికి ఉపయోగించి ప్రాణ దానం చేసినట్లు అక్కడి డాక్టర్లు తెలిపారు. మృతుడికి భార సుజాత, ఇద్దరు కుమారులున్నారు.

విద్యారంగ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర అపారం

ముథోల్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర అపారమని ముథోల్ మండల విద్యాధికారి రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ముథోల్‌లోని మండల అభివృద్ధి కార్యాలయంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని ఎంపికైన మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో రమణా రెడ్డి మాట్లాడుతూ... శుక్రవారం సెలవు కావడంతో శనివారం కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఏపీవో శిరీషారెడ్డి, ఉపాధ్యాయులు అబ్దుల్ అహద్, రాజశేఖర్ చారి, నారాయణ, కే. రాజేశ్వర్, ప్రవీణ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పి. గంగాధర్, గంగాధర్, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆసంవార్ సాయినాథ్, సుభాష్, ప్రవీణ్ కుమార్, మాధవ్ రావు, ఆనంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన ముథోల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గీతా, ఉపాధ్యాయులు కవిత, స్వర్ణలత, అంజుమ్ పర్వీన్, నీరజ, షాయిదా పర్వీన్, కవిత యాదవ్, కొక్కుల గంగాధర్, ఉపాధ్యాయులున్నారు.



ముథోల్‌లో ఉపాధ్యాయులకు సన్మానించిన దృశ్యం

తానూర్ : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలస్థాయిలో ఐదుగురు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికవడంతో మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయంలో శనివారం ఎంఈవో నరేందర్ సన్మానించి ప్రశంసా పత్రాలను, మెమొంటోను అందజేశారు. తానూర్ పాఠశాల నుంచి నరేందర్, కోలూర్ పాఠశాల నుంచి భీమ్‌భూషణ్; ఝరీ(బీ) నుంచి రవీందర్, హంగిర్గా నుంచి అజహరుద్దీన్, బోంద్రడ్ పాఠశాల నుంచి అజయ్‌లు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక య్యారు. కార్యక్రమంలో ఎంఈవో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, ఎంపీడీవో నసీరుద్దీన్ పాల్గొన్నారు.

నర్సాపూర్(జి) : భైంసాలోని కిసాన్ గల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాచేవాడ్ గంగాప్రసాద్‌కు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం నిర్వహించారు. విద్యారంగంలో ఆయన చేసిన విశేషకృషికి గుర్తింపుగా ఈ సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సామాజిక వేత్త జాదవ్ మోతిలాల్ పటేల్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల చదువు కోసం గంగాప్రసాద్ చేస్తున్న కృషి అసాధారణమని కొనియాడారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త సయ్యద్ కలీం, ఎండీ జాబీర్, సంతోష్, రామ్‌గౌడ్, కేఎల్. రాములు, తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, గంగా ప్రసాద్ లాంటి ఆదర్శ ఉపాధ్యాయులు మనకు గర్వకారణమని తెలిపారు

వివాదాల్లోకి పుణ్యక్షేత్రాన్ని లాగొద్దని నిరసన

బాసర, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఎంతో విశిష్టత గల బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రాన్ని వ్యక్తిగత వివాదాలకు ముడిపెట్టవద్దని యువకులు స్పష్టం చేశారు. ఒక సంఘటనను పట్టుకొని బాసర ఆలయానికి ఆపాదించి దుష్ప్రచారం చేయడంపై యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక బస్టాండ్ వద్ద యూట్యూబ్ ఛానెల్‌కు సంబంధించిన రిపోర్టర్ దిష్టిబొమ్మను ఊరేగించి దహనం చేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ సోషల్ మీడియాలో ప్రచారం కోసం బాసర ఆలయాన్ని ప్రస్తావిస్తూ వీడియోలు చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వీడియోలు రూపొందిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. వార్తలకు వ్యతిరేకం కాదని ప్రతి విషయానికి బాసరాలయాన్ని ప్రస్తావించడం అమ్మవారి ప్రతిష్టతకు భంగం కలిగించేలా ముడిపెట్టడం తగదని హితవు పలికారు. బాస ర ఆలయంలో ఏదైనా తప్పు జరిగితే ముందుండి పోరాడుతామని స్పష్టం చేశారు. అంతేగాని అనవసర వీడియోలతో బాసరపై సోషల్ మీడియాలో నెగిటివ్ ప్రచారం చేయవద్దన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బాసర యువకులు

బాధిత కుటుంబాలకు పరామర్శ

కుంటాల, సెప్టెంబర్, 6 (ఆంధ్రజ్యోతి) : కుంటాల మండలంలోని సూర్యాపూర్, పెంచికల్‌పాడ్ గ్రామాలలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను శనివారం ముథోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్ పరామర్శించారు. సూర్యాపూర్ గ్రామానికి చెందిన బక్కి ప్రభాకర్ తల్లి మృతిచెందడంతో, పెంచికల్‌పాడ్ గ్రామంలో మారుతిపటేల్ సతీమణి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమణ రావు, స్థానిక నాయకులు దిగంబర్ పటేల్, అశోక్, తదితరులు ఉన్నారు.

దిమ్మదుర్తి మాజీసర్పంచ్ అనారోగ్యంతో మృతి

మామడ, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దిమ్మదుర్తి గ్రామానికి చెందిన అందే లక్ష్మీ అనారోగ్యంతో మృతిచెందింది. లక్ష్మీ 2006 నుంచి 2011 వరకు సర్పంచ్‌గా పనిచేశారు. 5 సంవత్సరాల పాటు గ్రామానికి ఎనలేని సేవలందించారు. లక్ష్మీ మృతి పట్ల గ్రామస్థులు, కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అమె అత్యక్రియలు ఆదివారం రోజున గ్రామంలో నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

9వ తేదీన నిర్మల్‌లో జాబ్ మేళా

ఖానాపూర్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 9వ తేదీన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి గోవింద్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రైవేట్ రంగంలోని వరుణ్‌మోటార్స్, అపోలో ఫార్మా కంపెనీలలో ఆయా విభాగాలలో పని చేసేందుకు ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు కంపెనీలలో మొత్తం 280 ఉద్యోగాలను ఈ జాబ్ మేళా ద్వారా కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఎస్ఎస్‌సీ ఆ పైన అర్హత కలిగిన వారు ఈ జాబ్ మేళాకు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. అర్హతలను బట్టి ఉద్యోగాలు వస్తాయని, బీటెక్, ఎం- ఫార్మా, డి- ఫార్మా, ఎంబీఏ, ఐటీఐ, డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, ఏదైనా డిగ్రీ, ఎస్ఎస్‌సీ అర్హతలు కలిగిన వారు ఈ జాబ్ మేళాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులంతా ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 9652707401, 9985678292, 7207917714 అనే నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



కుంటాల మండలం అందకూర్‌లో మాట్లాడుతున్న డీపీవో

కుంటాల, సెప్టెంబర్, 8 : (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాలలో అన్ని వ సతులు కల్పించడంతో పాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని నాణ్యమైనదిగా అందించాలని డీఎల్‌పీవో సుదర్శన్, డీపీవో శ్రీనివాస్ అన్నారు.శనివారం మండలంలోని అందకూర్ గ్రామంలో వారు మధ్యాహ్న భోజనం పరిశీలించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్దిరాం, తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

కుంటాల, సెప్టెంబర్, 6 (ఆంధ్రజ్యోతి) : కుంటాల మండలంలోని అందకూర్, దౌనెల్లి గ్రామాలలో శనివారం డీపీవో శ్రీనివాస్, డీఎల్‌పీవో సుదర్శన్‌లు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి రాబోయే రోజుల్లో ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇండ్లను వేగవంతం చేయాలని వారు సూచించారు.

ఘనంగా పోషకాహార వారోత్సవాలు

పెంబి, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మందపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పోషక విలువలు, అన్నప్రాసన, బాలికలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ వనమాల మాట్లాడుతూ... గర్భిణులు ప్రతి రోజు ఆకు కూరలు, పండ్ల రసాలను ఆహారంగా తీసుకోవాలని, జామ, ఉసిరి, నేరేడు పండ్లలో సి-విటమిన్ ఉంటుందని, బాదం పప్పు, గుడ్లు ఎక్కువ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఇందిరా, గంగ, ఆశా వర్కర్ వినోద, గంగమణి, అంగన్‌వాడీ టీచర్ వనమాల, తదితరులు ఉన్నారు. .

ఎల్‌పీజీ గ్యాస్ వినియోగంపై అవగాహన

కుంటాల, సెప్టెంబర్, 6 : (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దౌనెల్లి, దౌనెల్లి తండా గ్రామాలలో శనివారం ఎల్‌పీజీ గ్యాస్ వాడకంపై ప్రజలకు గ్యాస్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఎల్‌పీజీ వారోత్సవాల్లో భాగంగా గ్యాస్ వాడకం, అందువలన కలిగే లాభాల గురించి గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. రాబోయే రోజుల్లో గ్రామీణ ప్రాంతాలలో కట్టెల పొయ్యి ఉండకూడదన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

లింబా(కే)లో రథం విరాళం

కుంటాల, సెప్టెంబర్, 6 : (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లింబా (కే) గ్రామంలో శనివారం గ్రామానికి చెందిన బుసాపూర్ జలపతి రెడ్డి, ఏనుగు బాజారెడ్డిలు గ్రామాభివృద్ధి కమిటీసభ్యులకు స్వర్ణరథాన్ని విరాళంగా అందజేశారు. వీరి అమ్మనాన్నల స్మారకార్థం రూ.2.50 లక్షల విలువ చేసే స్వర్ణరథాన్ని గ్రామ ప్రజల అవసరం నిమిత్తం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వర్ణరథం విరాళం అందజేసిన వారిని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు అశోక్ రెడ్డి, ఆనంద్ రావు పటేల్, సొసైటీ డైరెక్టర్ గోనె గజ్జారాం, గ్రామాభివృద్ధి కమిటీ, గ్రామస్థులు ఉన్నారు.

మద్యం మత్తులో మహిళ వీరంగం

నిర్మల్‌రూరల్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మద్యం మత్తులో బురఖా ధరించి నిజామాబాద్‌కి చెందిన నసీం బేగం అనే యువతి గణేష్ నిమజ్జనంలో హంగామా చేసిందని, దీనిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ఎవరైనా ఫార్వర్డ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ముగింపు దశకు చేరుకున్న
పంట నష్టం సర్వే



● గణేష్, వ్యవసాయ అధికారి, భైంసా

గత నెలలో కురిసిన భారీ వర్షాల మూలంగా నష్టపోయిన పంటల సర్వే ముగింపు దశకు చేరుకుందని భైంసా మండల వ్యవసాయాధికారి గణేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడి పలు వివరాలు తెలిపారు. భైంసా పట్టణ, మండల పరిధిలో 8 వ్యవసాయ క్లస్టర్లు ఉండగా 6 క్లస్టర్ల పరిధిలో పంటలు అధికంగా దెబ్బతిన్నాయని వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతుల వారీగా నష్టపోయిన పంటల వివరాలపై సర్వే చేపట్టారని తెలిపారు.

ప్రశ్న: భైంసా పరిధిలో పంటల సాగు విస్తీర్ణం ఎంత.?.

జవాబు : భైంసా పట్టణ, మండల పరిధిలో 45వేల ఎకరాల సాగు విస్తీర్ణం ఉంది. ఇందులో ప్రధానంగా సోయా, పత్తి, వరి పంటల సాగు అధికంగా ఉంటుంది.

ప్ర: భారీ వర్షాలతో పంటలు ఏ మేరకు, ఎక్కడెక్కడ దెబ్బతిన్నాయి.?.

జ: ప్రాథమిక అంచనాల ప్రకారం భైంసా పట్టణ, మండల పరిధిలో 519 మంది రైతులకు సంబంధించి 650 ఎకరాల విస్తీర్ణంలో పంటలు నష్టపోయినట్లుగా గుర్తించాం. ప్రధానంగా సుద్దవాగు పరివాహక ప్రాంతంతో పాటు ఆయా క్లస్టర్ల పరిధిలో నదుల పరివాహక ప్రాంతాల్లో పంటలు అధికంగా దెబ్బతిన్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి దిగువనున్న వ్యవసాయ క్షేత్రాలలోకి ఉధృతితో ప్రవహించి నిలిచిపోవడం మూలంగా కొన్ని ప్రాంతాల్లో పంటల పైర్లు దెబ్బతిన్నాయి.

ప్ర: నష్టపోయిన పంటల సర్వే ఎంత వరకు పూర్తయింది?

జ: భైంసా పట్టణ, మండల పరిధిలో 8 క్లస్టర్లు ఉండగా 6 క్లస్టర్లలో మాత్రమే పంటలు దెబ్బతిన్నాయి. సంబంధిత 6 క్లస్టర్లలో నష్టపోయిన పంటల సర్వే 90 శాతం పూర్తయ్యింది. సోమవారం వరకు మిగతా భాగం పూర్తి చేసి నష్టపోయిన పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తాం.

● (భైంసా, ఆంధ్రజ్యోతి)

కొనసాగుతున్న గడ్డెన్నవాగు
ప్రాజెక్టు వరద నీరు విడుదల

● ఇన్‌ఫ్లో 1000 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 2200 క్యూసెక్కులు



ప్రాజెక్టు గేట్ ద్వారా సుద్దవాగులోకి వదిలివేసిన వరదనీరు

భైంసా, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతం నుంచి గడ్డెన్నవాగు ప్రాజెక్టులోకి చేరుతున్న వరద నీటికి అనుగుణంగా అవుట్ ఫ్లో కొనసాగుతోంది. ఈ నెల ఆరంభం నుంచి కొనసాగుతున్న వరద నీటి వదిలి వేత శనివారం సైతం యదావిధిగా కొనసాగింది. శనివారం ప్రాజెక్టులోకి 1000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగగా ఒక వరద గేట్ ద్వారా దిగువననున్న సుద్దవాగులోకి 2200 క్యూసెక్కుల వరద నీటి వదిలివేత కొనసాగింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 358.7 మీటర్లు, నిల్వ సామర్థ్యం 1.83 టీఎంసీలు ఉండగా శనివారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో నీటి మట్టం 358.6 మీటర్లు, నీటి నిల్వలు 1.772 టీఎంసీలుగా ఉన్నాయి. ఎగువ భాగంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద నీటి చేరిక పరిస్థితులకు అనుగుణంగా నీటి వదిలివేత కొనసాగిస్తున్నామని ప్రాజెక్టు నిర్వాహణాధికారులు వెల్లడించారు. కాగా ప్రస్తుత వర్షకాలపు సీజన్‌లో ప్రాజెక్టులోకి ఇంత వరకు 7.79 టీఎంసీల వరద నీరు వచ్చి చేరగా వరద గేట్ల ద్వారా సుద్దవాగులోకి ఇప్పటి వరకు 6.67 టీఎంసీల వరద నీటిని వదిలివేసారు. ఇక ప్రాజెక్టు ప్రాంతంలో ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 931.09 మి.మీటర్ల వర్షపాతం నమోదయింది.

మా బడి తోటలో
కూరగాయల సాగు

» మధ్యాహ్న భోజనానికి సాగు చేసిన కూరగాయలే వినియోగం



మాబడి తోటలో పండించిన కూరగాయలతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు

నేరడిగొండ, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బుగ్గారం (బీ) గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో మా బడి తోట కార్యక్రమంలో భాగంగా. కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు. ఈ పాఠశాలలో 1 నుంచి 7వ తరగతి వరకు సుమారు 150 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలలో ఆరుగురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తూ పాఠశాల ఆవరణలో ఆకు కూరలు, కూరగాయలు సాగు చేస్తున్నారు. సాగు చేసిన ఆకుకూర, కూరగాయలనే మధ్యాహ్న భోజనంలో వినియోగిస్తున్నారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనంలో పాఠశాలలో పండించిన కూరగాయలు, ఆకు కూరలను మాత్రమే వాడుతున్నారు. మా పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రతీ రోజు మధ్యాహ్నం భోజనంలో పాఠశాలలో పండించే కూరగాయలు ఆకుకూరలనే వండిపెడుతున్నామని ప్రధానోపాధ్యాయురాలు రాథోడ్ సునీత అన్నారు. కాగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఈ పాఠశాల ఉపాధ్యాయులు రాథోడ్ సునీత, ప్రధానోపాధ్యాయురాలు లీలావతి, ఎస్‌జీటీగా విధులు నిర్వహిస్తూ మండలంలో గల పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

విద్యార్థుల ఎదుగుదలలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

● పీవో ఖుష్బూ గుప్త



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఉట్నూర్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కొమురం భీం కాంప్లెక్స్ పీఎంఆర్‌సీ భవనంలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమానికి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించడంలో ఉపాధ్యాయుల సహకారం ఎంతో కీలకమైనదని అన్నారు. ఏ రంగంలోనైనా రాణించడానికి గురువు అవసరమని తెలిపారు. సమాజంలో ఉపాధ్యాయులకు సముచిత స్థానం కల్పిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, బదిలీలు, పదోన్నతులు, కౌన్సిలింగ్ ప్రక్రియను చేపట్టిందని తెలిపారు. విద్యార్థుల జీవితానికి దృఢమైన పునాది వేసి భవిష్యత్తులో సమాజం గౌరవించే స్థాయికి చేరుకోవడంలో ఉపాధ్యాయుల కృషి అనిర్వచనీయమైనదని అన్నారు. ఉపాధ్యాయులు వారి గురుతర బాధ్యతను నిర్వర్తించి దేశానికి మంచి పౌరులను అందించాలన్నారు. ఈ సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ తరగతి గది దేశ భవిష్యత్తు నిర్మాణంలో ప్రాముఖ్యత కలిగి ఉంటుందని, తరగతి గది జ్ఞానాన్ని అందించే కర్మాగారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గిరిజన సంక్షేమ శాఖల ఉపసంచాలకులు జాదవ్ అంబా జీ, రమాదేవి, జనార్ధన్, ఆర్‌సీఓ అగస్టీయన్, పీవీటీజీ ఏపీఓ మెస్రం మనోహర్, ఉమ్మడి జిల్లాల సంక్షేమ శాఖల అధికారులు, క్రీడా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు

నేరడిగొండ: విద్యార్థులు సమాజ భవిష్యత్ ఉపాధ్యాయుల చేతిల్లోనే నిర్మాణం అవుతుందని ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌లు పేర్కొన్నారు. మాజీ రాష్ట్రపతి సర్వే పల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని శనివారం ఐటీడీఏ నిర్వహించిన గిరిజన సంక్షేమ శాఖ ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో మండలానికి చెందిన గుగ్లోత్ అంబారావ్‌కు ఉత్తమ్ ప్రధానోపాధ్యాయుడిగా ఎంపికైనందుకు సత్కరించి అవార్డులను ప్రదానం చేశారు.

సందడిగా 'ఆంధ్రజ్యోతి' గణపతి నిమజ్జనం



ధర్మారం(బి)లో ఉన్న ఆంధ్రజ్యోతి దినపత్రిక ఎడిషన్ కార్యాలయంలో నవరాత్రులు పూజలందుకున్న గణపతి నిమజ్జనం శనివారం సందడిగా నిర్వహించారు. కార్యాలయ సమీపంలోని బర్దీపూర్ చెరువులో గణేష్ విగ్రహాన్ని గంగ ఒడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి నిజామాబాద్ యూనిట్ బ్రాంచ్ మేనేజర్ నల్లా తిరుపతిరెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జ్ కసుపు వెంకటరమణ, సర్క్యులేషన్ మేనేజర్ మార్క భాస్కర్, అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్ పడిగల రాజేశ్వర్, ప్రొడక్షన్ ఇన్‌చార్జ్ ఒజ్జె రవి, టెక్నికల్ ఇన్‌చార్జ్ సందెల నరేష్, ఎడిటోరియల్ సభ్యులు, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

● (డిచ్‌పల్లి , ఆంధ్రజ్యోతి)

నిమజ్జనంలో సంప్రదాయం పాటించాలి

» డీజేల విష సంస్కృతిని ఈ ఏడాది ప్రభుత్వం నిషేధించింది
» తరాలుగా వస్తున్న డప్పు, డోలు, సన్నాయి వాయిద్యాలను వాడుకోవాలి
» ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్



ఖానాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఖానాపూర్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : వినాయక నిమజ్జన మహోత్సవ వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం రాత్రి ఖానాపూర్‌లో ప్రారంభమైన నిమజ్జన మహోత్సవ వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తాలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. అనంతరం భక్తులను ఉద్దేశించిన ప్రసంగించిన ఎమ్మెల్యే నిమజ్జన మహోత్సవంలో ఈ ఏడాది డీజేల విష సంస్కృతికి ప్రభుత్వం మంగళం పాడిందన్నారు. డీజే లు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇప్పించాలని తనకు ఎంతో మంది ఫోన్లు చేసిన తాను తిరస్కరించానన్నారు. వినాయక నిమజ్జనాల మహోత్సవంలో తరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను పాటిస్తూ డప్పు, డోలు, సన్నాయి, వాయిద్యాలను వాడాలని సూచించారు. వినాయకుడికి నవరాత్రుల పాటు ప్రత్యేక పూజలను నిర్వహించి నిమజ్జనం రోజు ఇష్టారీతిన వ్యవహరించకూడదని సూచించారు. సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకొని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే సూచించారు. ఆయన వెంట హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరా జం సురేష్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, పీఏసీఎస్ చైర్మన్ ఆమంద శ్రీనివాస్, కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికెని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మున్సిపల్ మాజీ చైర్మన్లు రాజు ర సత్యం, అంకం రాజేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడార్ల గంగ నర్స య్య, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ సం తోష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శెట్టి శ్యామ్మోహన్ రావు, జన్నారపు శంకర్, మదిరే సత్యనారాయణ, శేషాద్రి, లక్ష్మీపతి, నిట్ట రవి, స్థానిక నాయకులున్నారు.

వేలం పాటలో లడ్డు దక్కించుకున్న ముస్లిం మహిళ

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శివాజీ నగర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి శోభాయాత్రలో నిర్వహించిన లడ్డు వేలం పాటలో ఈద్‌గాంకు చెందిన ముస్లిం మహిళ అయిన న్యాయవాది మహమ్మద్ అమ్రిన్ పాల్గొని వేలం పాట పాడి అత్యధిక ధర రూ. 1,88,888లతో దక్కించుకున్నారు. కుల మతాలకు అతీతంగా ఐక్యతను చాటిన మహిళలను కాలనీ వాసులు ప్రశంసలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో శివాజీ నగర్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు బాసర బ్రిడ్జిపై ఆంక్షలు

» సాయంత్రం వరకు రాకపోకలు నిషేధం



బాసర వంతెనపై ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు

బాసర, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : బాసర గోదావరి నది వంతెనపై పోలీసులు ఆంక్షలు విధించారు. వినాయక నిమజ్జన కారణంగా బాసర నుండి నిజామాబాద్ వెళ్లేందుకు శనివారం రాత్రి నుండి నిలిపివేసినట్లు బాసర ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం సాయంత్రం వరకు కాంక్షలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. నిజామాబాద్ పట్టణంతో పాటు కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, హైదారాబాద్ జిల్లాల నుండి వినాయక విగ్రహాలు బాసరకు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. ప్రతి సంవత్సరం 11వ రోజు తర్వాత రోజు గోదావరి వంతెన నిమజ్జన సందడి ఉంటుంది. గత ఏడాది నుండి నిజామాబాద్ అధికారుల నందిపేట మండలం ఉమ్మెడ గోదావరి వంతెన వద్ద నిమజ్జన ఏర్పాటు చేయడంతో చాలా వరకు నిజామాబాద్ పట్టణం నుండి విగ్రహాలు నిమజ్జనం కోసం అక్కడికి తరలిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి బాసరకు తీసుకువచ్చే విగ్రహాలను ప్రశాంతంగా నిమజ్జనం చేసేందుకు గోదావరి వంతెన వద్ద అధికారులు ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలను అమర్చారు. ఒక క్రేన్‌నుఅందుబాటులో ఉంచారు. వంతెనకు ఇరువైపులా నిర్మల్ జిల్లా పోలీసులతో పాటు అటువైపు నిజామాబాద్ జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు ఏర్పాట్లు చేసింది. వంతెన మీదుగా ప్రైవేటు వాహనాలతో పాటు ఆర్టీసీ బస్సులను ఎలాంటి వాహనాలను అనుమతించమని అధికారులు పేర్కొంటున్నారు. నిజామాబాద్ వైపు వెళ్లేవారు మహారాష్ట్ర మీదుగా లేదంటే నిర్మల్ మీదుగా వెళ్ళాల్సి ఉంటుంది.

యోగా ప్రతీఒక్కరి జీవితంలో
భాగస్వామ్యం చేసుకోవాలి

» మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ప్రతీఒక్కరూ యోగాను జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని, యోగాతో ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత మెరుగుపడుతుందని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. గత రెండు రోజుల నుంచి స్థానిక దివ్య గార్డెన్‌లో జిల్లా కేంద్రానికి చెందిన యోగా గురువు అన్నపూర్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి యోగా కాంపిటేషన్ ప్రోగ్రాంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు ప్రదర్శించిన యోగా విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ చిన్నాటి నుంచే యోగాను అభ్యసించినట్లయితే అనేక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జగన్నాథం, నందన కృపాకర్, రాంరెడ్డి, ప్రభాకర్, ప్రవీణ్, సునీత్, ప్రవీణ్, మల్లేష్, పీవీ రమణారెడ్డి పీఏసీఎస్ చైర్మన్, పాకాల రామచందర్ పాకాల ఫౌండేషన్ చైర్మన్, శ్రీకాంత్ యాదవ్ మాజీ వైస్ చైర్మన్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు బాసర ఆలయం మూసివేత

● చంద్రగ్రహణం ప్రభావం

బాసర, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): సంపూర్ణ చంద్ర గ్రహణాన్ని పురస్కరించుకొని ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి జ్ఞాన సరస్వతి దేవి ఆలయంతో పాటు ఉప ఆలయాలను మూసి వేయనున్నట్లు ఆలయ ఈవో సుదర్శన్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం ఇంటి గంటలకు ఆలయంలోని అమ్మవార్లకు ఉప ఆలయంలో మహా నివేదిన, హారతి నిర్వహించి మూసివేయనున్నట్లు పేర్కొన్నారు. సోమవారం తెల్లవారు జామున 4 గంటల నుంచి భక్తులు జరుపుకునే అభిషేక సేవను రద్దు చేసినట్లు తెలిపారు. గ్రహణ అనంతరం ఆలయంతో పాటు ఉప ఆలయాలను గోదావరి జలలతో సంప్రోక్షణ చేసి ఉదయం 7.30 నుంచి అర్జిత సేవలు ప్రారంభమవుతాయని అర్చకులు, అధికారులు తెలిపారు.

రక్త దానం కార్యక్రమాలు
నిరంతరం కొనసాగాలి

» టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

ఉట్నూర్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఆపదలో ఉన్న వారిని ఆదుకునే విధంగా రక్తదాన శిబిరాలు నిరంతరం కొనసాగాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శ్రీ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం మహత్తరమైన సేవ అని, రక్తం ఇచ్చే ప్రతి ఒక్కరు ప్రాణాపాయ కాపాడుతున్న మహానుభావులని పేర్కొన్నారు. మాజీ జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ తో కలిసి రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సునీల్ జాదవ్, పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాం దాస్ లకావత్, ఫౌండేషన్ చైర్మన్ వసంత్ జాదవ్,గణేష్‌వైద్య సిబ్బంది, రక్త దాతలు పాల్గొన్నారు.

రూ.16 లక్షల విలువ గల
బంగారం పోగొట్టుకున్న ఆరోగ్య మిత్ర

లక్ష్మణచంద, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నిర్మల్‌కు చెందిన ఆరోగ్య మిత్ర కొంక సుజాత సుమారు రూ.16 లక్షల విలువ చేసే 16 తులాల బంగారాన్ని శనివారం పోగొట్టు కుంది. సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ చేసి న సమాచారం ప్రకారం నిర్మల్ నుంచి ఖానాపూర్ కు తన కుమారుడితో కలిసి బైక్‌పై వెల్తుండగా నిర్మల్ - నర్సాపూర్ (డబ్ల్యూ) చెక్ పోస్ట్ మధ్య బైక్ కు వేలాడదీసిన బ్యాగ్ పడిపోయిందని అందులో ఉన్న 16 తులాల బంగారం పోయిందని ఆవేదన చెందారు. ఈ బంగారం తన కూతురి పెళ్లికోసం నగలుగా తయారు చేసి ఉంచానని ఈ బంగారం లేకపోతే కూతురు పెళ్లి చేసే అవకాశం లేదని వాపోయారు. ఎవరికి దొరికినా ఈ మొబైల్ నంబర్‌కు 94414 28234కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు..

కంకర పోశారు.. బీటీ మరిచారు

» పల్లి (బి) గ్రామస్థులకు తప్పని ఇబ్బందులు
» పట్టించుకోని అధికారులు



పల్లి(బి) గ్రామానికి రోడ్డులో కంకర వేసి వదిలేసిన దృశ్యం

తలమడుగు , సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం రోడ్ల నిర్మాణం కోసం కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తున్నప్పటికీ కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల ఇష్ట రాజ్యంతో పనులు నత్తనడకన సాగడంతో గ్రామీణ ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని పల్లి (బి) గ్రామానికి వెళ్లే రోడ్డుకు రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా అధికారులు కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. కానీ ఆ పనులు నత్తనడకన సాగడంతో గ్రామస్తులకు ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. గత నెల రోజుల క్రితం రోడ్డు మరమ్మతులు భాగంగా కంకర వేశారు. కానీ బీటీ వేయడం మర్చిపోవడంతో కంకర రోడ్డుతో కష్టాలు తప్పడం లేదు. దీనికి తోడు వర్షాలు అధికంగా కురవడంతో ప్రయాణికులు మరింత ఇబ్బందులు ఎదురవుతున్నారు. ఈ విషయమై గ్రామస్తులు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించిన ఎవరు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ రోడ్డు గుండా రాత్రి ప్రయాణం చేయాలంటేనే అరచేతులు ప్రాణం పెట్టుకొని ప్రయాణం చే యాల్సిన పరిస్థితిలు ఏర్పడుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు.

ప్రభుత్వంపై పోరుకు సిద్ధమవుతున్న ఆదివాసీలు

» ఈ నెల నుంచే ఉద్యమ గర్జన



మాట్లాడుతున్న తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కొట్నాక్ విజయ్

ఉట్నూర్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : 'లంబాడా హటావో, ఆదివాసీ కో బచావో 'నినాదంతో తెలంగాణ రాష్ట్రంలోని 9 తెగల ఆదివాసీ గిరిజనులు ప్రభుత్వంపై పోరుకు సిద్ధం అవుతున్నారు. సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసు జారీ చేసినందున ప్రభుత్వం ఆదివాసుల పక్షాన ఉండి ఆదివాసులకు న్యాయం చేయాలని, లంబాడీలు, సుగాలీలు గిరిజనులు కాదని సుప్రీం కోర్టుకు నివేదించాలని డిమాండ్ చేస్తున్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ మండలం మత్తడిగుడలో జిల్లా రాయి సెంటర్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా ఆదివాసీ గిరిజన సంఘాల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా రాయి సెంటర్ జిల్లా మేడి మెస్రం దుర్గు పటేల్ అధ్యక్షత వహించగా ఆదివాసీ హక్కుల పోరాట సమి తి రాష్ట్ర అధ్యక్షుడు కోట్నాక్ విజయ్, తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, ఆదివాసీ సంఘాల రాష్ట్ర నాయకులు చుంచి రామకృష్ణ, రాంబాబు, మెట్టు పాపయ్య లతోపాటు పలువురు ప్రతినిధులు, ఉమ్మడి జిల్లాలోని రాయి సెంటర్ల ప్రతినిధులు, ఆదివాసీ గిరిజన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ విద్యార్థి సంఘం తదితర నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కోట్నాక్ విజయ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే తె? వెంకటరావు, మాజీ ఎంపీ సోయం బాపూరావు లతోపాటు మరికొందరు ఆదివాసీ మహిళలు, ఆదివాసీ సంఘాల నాయకులు లంబాడాలు ఎస్టీలు కాదని పేర్కొంటూ న్యాయస్థానాలను ఆశ్రయించడంతో సుప్రీం కోర్టు ఇటీవల నాలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు నోటిసులు జారీ చేసి సుగాలీలు, లంబాడీలు ఎస్టీలు కాదని వస్తున్న వాదనలపై నివేదికలు సమర్పించాలని ఆదేశించిందన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఆదివాసీ సంఘాలు జేఏసీగా ఏర్పడి ప్రభుత్వంపై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల లోనే భద్రాచలంలో, అక్టోబర్ మాసంలో జోడేఘాట్‌లో, నవంబరులో వరంగల్‌లో ఆదివాసులు భారీ ఉద్యమ సభలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. సుప్రీం కోర్టు వరకు ఆదివాసుల గొంతులు వినిపించేలా ఉద్యమ కార్యాచరణ చేపడతామన్నారు. 2017 నాటి ఆదివాసుల ఉద్యమాన్ని తిరిగి నిర్వహిస్తామన్నారు. సుప్రీంకోర్టు నోటిసులు వచ్చిన తర్వాత లంబాడీలు బస్సు యాత్ర నిర్వహించాలని చూస్తున్నందున వారి బస్సు యాత్రలను అడ్డుకుంటామన్నారు. న్యాయస్థానాలపై ఆదివాసులకు పూర్తి నమ్మకం ఉందని, ప్రభుత్వం సుప్రీం నోటీసుపై వెంటనే స్పందించి నివేదికలు ఇవ్వాలన్నారు. లంబాడీలు ఇప్పటికే అందర్నీ అధిగమించారని యూనియన్ పబ్లిక్ పరీక్షల్లో సైతం అధిక మొత్తంలో ఉద్యోగాలు పొందుతున్నారన్నారు. తమ నాయకులు తెల్లం వెంకట్‌రావు, సోయం బాపూరావులపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం లంబాడ నాయకులతో చర్చలు జరిపినందున ఆదివాసీ ఎంపీ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆదివాసీ ముఖ్య నాయకులతో చర్చలు జరిపే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్టీ హోదాల్లో రిజర్వేషన్‌లు కేటాయించవద్దని తీర్మానించారు.

సంఘాల సమన్వయంతో ఉద్యమం: దుర్గు పటేల్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని ఆదివాసీ సంఘాలను సమన్వయం చేసుకొని ఉద్యమాలు చేపట్టామని జిల్లా రాయి సెంటర్ అ ధ్యక్షుడు మెస్రం దుర్గు పటేల్ అన్నారు. ఆదివాసీ 9 తెగలను కలుపుకొని వెళ్తామని ఎవరు ఎలాంటి సందేహాలకు లోను కావద్దన్నారు. నాయక పో డు, కొలాం సేవా సంఘం, తోటి బిరుదు గోండు సేవా సంఘం, ఆదివాసీ ప్రధాన్ పురోహిత సంఘం, రాజ్ గోండు సేవా సంఘం, లాంటి 9 ఆదివాసీ తెగలను కలుపుకొని ముందుకు వెళ్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పంద్రం జ్యోతిరామ్, మంగం విషం రావు, పెందుర్ గోపి, పెందుర్ ప్రభాకర్,మెస్రం శేఖర్ బాబు బాపురావు పాల్గొన్నారు.



నిర్మల్‌లో శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎస్పీ


క్రేన్‌సహాయంతో కాలువ గడ్డ గణపతిని తీస్తున్న దృశ్యం


ఖానాపూర్ శ్రీరాంనగర్‌లో శోభాయాత్రను ప్రారంభిస్తున్న తహసీల్దార్ సుజాత, అధికారులు


ఖానాపూర్‌లో శివాజీనగర్ వినాయకుడు

వైభవంగా...



నిర్మల్‌లో నిమజ్జనం

- ఎమ్మెల్యే, ఎస్పీ పూజలు
- శోభాయాత్ర పొడవునా సీసీ కెమెరాల నిఘా
- భక్తులతో కిటకిటలాడిన నిర్మల్ పట్టణ వీధులు
- భారీ బందోబస్తు

నిర్మల్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలో శనివారం గణేష్ నిమజ్జన శోభాయాత్ర వేడుకలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. బుధవార్‌పేట్ నెంబర్ 1 గణేష్ మండలి వద్ద ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎస్పీ జానకి షర్మిల, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు అక్కడి వినాయకుడి విగ్రహానికి పూజలు చేశారు. కార్యక్రమం అనంతరం శోభాయాత్ర ప్రారంభమైంది. బుధవార్‌పేట్ దారిలోనే ఉన్న మరి కొన్ని వినాయక విగ్రహాల శోభాయాత్ర కూడా మొదలైంది. బుధవార్‌పేట్ నుంచి మొదలైన ఈ శోభాయాత్ర కొత్త బస్టాండ్, వివేకానందచౌక్, రూరల్ పోలీస్‌స్టేషన్ రోడ్డు మీదుగా నగరేశ్వర వాడకు చేరుకుంది. ఇక్కడ ఏర్పాటు చేసిన స్వాగత వేదికను ఉద్దేశించి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు. స్వాగతవేదిక పైన గణేష్ ఉత్సవ సమితి బాధ్యులంతా ఈ మార్గంలో శోభాయాత్ర ద్వారా వచ్చే వినాయకులకు స్వాగతం పలుకుతూ ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. ఇక్కడి స్వాగత వేదిక పైన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ఎస్పీ జానకి షర్మిల, తదితరులు ప్రసంగించారు. అయితే ఇతర చోట్లకు భిన్నంగా నిర్మల్‌లో రెండు రోజులపాటు నిమజ్జన ఉత్సవాలు జరుగుతుంటాయి. ఈసారి కూడా ఆదివారం సాయంత్రం వరకు వినాయకుల నిమజ్జన కార్యక్రమం పూర్తి కానున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. మధ్యాహ్నం ప్రారంభమైన బుధవార్‌పేట్ వినాయకుడి నిమజ్జన శోభాయాత్ర అర్ధరాత్రికి బంగల్‌పేట్ చెరువుకు చేరుకుంటుంది. కాగా అన్ని వినాయక శోభాయాత్రల వద్ద డీజే సిస్టమ్స్ పాటలతో యువకులు ఊగిపోయారు. నిర్మల్ పట్టణమంతా డీజే శబ్దాలతో మార్మోగింది. ఏ వీధి చూసినా వినాయకుడి శోభాయాత్ర వేడుకల సంబరం అంబరాన్ని తాకింది. ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో ఈసారి నిర్మల్ పట్టణంలోని అన్ని మార్గాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. శుక్రవారం నాటికే మొత్తం పట్టణమంతా సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియ ముగిసింది. అలాగే వారం రోజుల నుంచి పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు సైతం కొనసాగిస్తున్నారు. ప్రార్థన మందిరాల వద్ద, దేవాలయాల వద్ద ప్రత్యేకంగా పోలీస్ సిబ్బందిని నియమించి అక్కడ బందోబస్తు చర్యలు చేపడుతున్నారు. రెండు రోజుల పాటు జరిగే వినాయక నిమజ్జన శోభాయాత్ర కోసం ఎస్పీ పకడ్బందీ బందోబస్తు చర్యలు చేపట్టారు. మొత్తం 500ల మంది పోలీ స్ సిబ్బందిని భాగస్వాములను చేస్తున్నారు. దీనికి తోడు అడిషనల్ ఎస్పీలు, అలాగే 11 మంది ఇన్‌స్పెక్టర్లు, 31 మం ది ఎస్సైలు, 16 మంది ఏఎస్సైలు, 303 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 31 మంది మహిళా పోలీసులు బందోబస్తు చర్యల్లో పాల్గొన్నారు.


నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి


ఖానాపూర్‌లో యువకుల నృత్యాలు


బుధవార్‌పేట్‌లో చిన్నారుల నృత్యాలు


నిర్మల్‌లో కొనసాగుతున్న గణేష్ నిమజ్జన శోభాయాత్ర

యంత్రాంగం అప్రమత్తంగా ఉంది

- కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా, సజావుగా జరిగేలా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లుకలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మున్సిపల్, పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ముందస్తుచర్యలు చేపట్టినట్లు తెలిపారు. శోభాయాత్ర మార్గమంతా శానిటేషన్ పనులు నిర్వహించి, గుంతలు పడిన రోడ్లను మరమ్మతు చేశారు. ప్రధానకూడళ్లలో మొబైల్ టాయిలెట్లు, తాగునీటి సౌకర్యం కల్పించగా, మహిళలు, పిల్లలు, వృద్ధులను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశారు. బారికేడ్లు, మెరుగైన లైటింగ్, జనరేటర్లు ఏర్పాటుచేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. బంగల్‌పేట్ చెరువు (వినాయక సాగర్) వద్ద ప్రత్యేక నిమజ్జన ఘాట్ సిద్ధం చేయబడింది. 5వ రోజు నుంచే క్రేన్లను వినియోగంలోకి తెచ్చి, 7వ రోజు, 9వ రోజు, 11వ రోజు జరిగే నిమజ్జన కార్యక్రమాలకు సక్రమంగా వినియోగిస్తున్నారు. పెద్ద విగ్రహాల నిమజ్జనం సాఫీగా పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకున్నారు. ప్రజల భద్రత కోసం సీసీ కెమెరా పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ బృందాలను మోహరించారు. మురుగు కాలువల శుభ్రత, చెత్త తొలగింపు పనులు క్రమం తప్పకుండా కొనసాగించబడుతున్నాయి. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అనౌన్స్‌మెంట్‌లు చేస్తూ, ఫైర్ ఇంజన్లు సిద్ధంగా ఉంచారు. అధికారులు మాట్లాడుతూ... ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు పూర్తచేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

కుభీర్ : మండల కేంద్రంలోని ఆలయంలో, కుల సంఘాలు, ప్రత్యేక మండపాల్లో కొలువుదీరి 11 రోజుల పాటు పూజలందుకున్న గణనాధులకు శనివారం ఉదయం పూజలు చేసి ప్రత్యేక వాహనలను పూలతో అలంకరించి శోభయాత్రతో నిమజ్జనానికి తరలించారు. శ్రీ విఠలేశ్వర స్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన వరసిద్ధి కర్ర వినాయకుని విగ్రహానికి ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావుపాటిల్, నాయకులు వడ్నం నాగేశ్వర్, భైంసా ఆత్మ చైర్మన్ సిద్ధంవార్ వివేకానంద్, ప్యాట లక్ష్మణ్, ఏఎంసీ చైర్మన్ గొనెలు కళ్యాణ్, ఆలయకమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు డా. పెంటాజీ, సూది రాజన్నతో పాటు పలువురు నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శోభయాత్ర ప్రారంభించారు. ప్రధాన వీదుల గుండా పలు సంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, డాన్స్‌లు నిర్వహిస్తూ గ్రామశివారులోని వాగులో నిమజ్జనం చేశారు.

- రూ.55 వేలకు లడ్డువేలం పాట

విఠలేశ్వర ఆలయంలోని వరసిద్ధి కర్ర వినాయకుని లడ్డు వేలం పాట నిర్వహించారు. ముందుగా పలక వేలం పాటలో పలకను బొడ్కే సునీల్ రూ. 18250కి, కండువాను కందూర్ శ్రీనాథ్ రూ. 3100, లడ్డు స్థానిక ఏఎంసీ మాజీ చైర్మన్ కందూర్ సంతోష్, రూ. 55వేలకు వేలం పాటలో దక్కించుకున్నారు.

- ప్రత్యేక ఆకర్షణగా సంప్రదాయంగా...

మండల కేంద్రంలోని శివసాయి ఆలయం గణేష్ నిమజ్జనం సంప్రదాయంగా భజనలు చేస్తూ తలపై వినాయకుని ప్రతిమను పెట్టుకొని ఎలాంటి ఆర్భాటాలు లేకుండా సంస్కృతి, సంప్రదాయలకు అనుగుణంగా భక్తి శ్రద్దలతో శోభయాత్రగా వెళ్లి నిమజ్జనం నిర్వహించారు.


తానూర్ : మండలంలోని బోసి గ్రామంలో మహాదేవుని ఆలయంలో కొలువైన శ్రీ కర్ర వరసిద్ధి వినాయకుని నవరాత్రి ఉత్సవాలు శనివారం ముగిశాయి. శ్రీ వరసిద్ధి వినాయకుని ఉత్తర పూజ, హారతి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉత్తర పూజ, హారతి కార్యక్రమం జరిగినంత సేపు స్వామి వారి మండపం పైన ఒక పిచ్చుక వచ్చి భక్తులందరిని ఆశ్చర్యపరిచింది. స్వామి వారి లడ్డును వేలం పాటలో సంగారెడ్డికి జిల్లాకు చెందిన శ్రీకాంత్‌రెడ్డి రూ. 1,11,000(ఒక లక్ష పదకొండు వేల రూపాయలు) వేలంలో సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఉత్తం బాలేరావు మాట్లాడుతూ... భక్తులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



సిద్ధంగా ఉన్న ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది

కుంటాల : మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం వినాయకచవితి నిమజ్జన ఉత్సవాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో వినాయక విగ్రహాన్ని ప్రధాన వీధుల గుండా ఊరేగించి వాగుల్లో నిమజ్జనం చేశారు.

ఖానాపూర్ : పట్టణంలో ప్రధాన గణేష్ మండళ్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జన శోభాయాత్ర శనివారం రాత్రి అట్టహాసంగా ప్రారంభమైంది. హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజం సురేష్ ఆధ్వర్యంలో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.


బోసి కర్ర వరసిద్ధి వినాయకుని శోభాయాత్ర


కుభీర్ వరసిద్ధి కర్ర వినాయకుని వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే


కుంటాలలో వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న ప్రజలు

యూరియా కొరతపై ఆందోళన వద్దు

- జిల్లా వ్యవసాయాధికారి అంజీప్రసాద్



భైంసా, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): యూరియా కొరతపై రైతాంగం ఆందోళ న చెందవద్దని జిల్లాకు మూడురోజుల వ్యవధిలో 2 వేల మెట్రిక్ టన్నుల యూరి యా సరఫరా కానుందని జిల్లా వ్యవసాయాధికారి అంజీప్రసాద్ వెల్లడించారు. శనివారం భైంసా ఏడీఏ కార్యాలయంలో నష్టపోయిన పంటల సర్వే వివరాలపై వ్యవసాయాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి జిల్లా వ్యవసాయాధికారి అంజీ ప్రసాద్‌ను కలిసి యూరియా కొరత వివరణ కోరింది. ఇందుకు స్పందించిన ఆయన జిల్లాకు మూడు రోజుల వ్యవధిలో 2 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉండనుందని తెలిపారు.వర్షకాలపు సీజన్‌కు జిల్లాకు మొత్తం 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముండగా ఇప్పటి వరకు 25 వేల మెట్రిక్ టన్నుల సరఫరా జరిగిందన్నారు. మిగతా ఐదు వేల మెట్రిక్ టన్నులలో మూడు రోజుల వ్యవధిలో 2 వేల మెట్రిక్ టన్నులు తదనంతరం మరో మూడు వేల మెట్రిక్ టన్నులు సరఫరా కానున్నాయని తెలిపారు. ఇక జిల్లాలో గత నెలలో కురిసిన భారీ వర్షాల మూలంగా ప్రాథమిక అంచనాల ప్రకారం 19,500 ఎకరాలలో వివిధ రకాల పంటలు దెబ్బతిన్నాయని వెల్లడించారు. ప్రస్తుతం వ్యవసాయ విస్తీర్ణాధికారులు తమ తమ క్లస్టర్ల పరిధిలో క్షేత్రస్థాయి పర్యటనలు చేపడుతూ నష్టపోయిన పంటల సర్వే చేపడుతున్నారని పేర్కొన్నారు. నాలుగు రోజుల వ్యవధిలోగా సర్వే పూర్తి చేసి సంబంధిత నష్టపోయిన పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని తెలిపారు.

- నర్సాపూర్(జి)మండల కేంద్ర రైతు బీమా స్వాహ పర్వంపై విచారణ

విదేశాల్లో మరణించిన వ్యక్తి పేరిట నకిలీ పత్రాలు సృష్టించి రైతు బీమా అర్థిక సాయపు స్వాహ పర్వపు ఘటనపై విచారణ చేపట్టనున్నామని జిల్లా వ్యవసాయాధికారి అంజీ ప్రసాద్ వెల్లడించారు. సంబంధిత స్వాహ పర్వం ఘటనను జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ కమిషనర్ దృష్టికి తీసుకవెళ్లి వారి ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపడుతామని తెలిపారు.ఇప్పటికే సంబంధిత సమయంలో విధులు నిర్వహించిన బదిలీపై ఇతర చోటుకు వెళ్లిన అప్పటి నర్సాపూర్(జి) మండల వ్యవసాయాధికారిను ఇక్కడకు రప్పించి విచారణ చేపట్టి పూర్తి వివరాలు సేకరిస్తామని వివరించారు.

యూరియా కోసం కడెంలో రాస్తారోకో


యూరియా కోసం రాస్తారోకో నిర్వహిస్తున్న రైతులు

కడెం, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : కడెం మండంలోని రైతులకు యూరియా అందించాలని సదర్మాట్ కాలువ సాధన సమితి అధ్యక్షుడు రైతు నేత రాజేందర్ హపావత్ డిమాండ్ చేశారు. శనివారం యూరియా కోసం రైతులతో కలిసి కడెం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రోడ్డుపై భైఠాయించి నిరసన తెలిపారు. జిల్లాలో యూరియా కొరత లేదని నిర్మల్ కలెక్టర్ ప్రకటించినా యూరియా కొరత ఎందుకు ఏర్పడుతుందని ఆయన ప్రశ్నించారు. అక్కడికి వచ్చిన కడెం తహసీల్దార్ ప్రభాకర్, ఏవో దినేష్, ఎస్సై సాయికిరణ్‌లు సర్ది చెప్పగా యూరియా ఇచ్చే వరకు పోరు ఆగదని చెప్పడంతో సాయంత్రం 6 గంటల వరకు ఖచ్చితంగా యూరియా అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు. దీంతో నిరసన విరమించారు. రైతులకు సరిపడా యూరియా అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కట్ట శ్యామ్‌సుందర్, మైనారిటీ నాయకులు ముబారక్, మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుడి ఊరేగింపు

భైంసా రూరల్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కోతుల్‌గాం గ్రామంలో కొండమీద బండ కింద వెలసిన గణాథుడికి ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. భైంసా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు గణనాథుడిని దర్శించుకున్నారు. అదే విధంగా కోతుల్‌గాం వచ్చిన భక్తులు బండకింద గణేశుడిని దర్శించుకుని కోరికలు తీర్చమని వేడుకున్నారు. 11 రోజులు వేద పండితులు కుంకుమార్చన చేసి, పూజలు నిర్వహించారు. గ్రామాల్లో గణనాథుడిని గ్రామంలోని వీధి వీధిలో యాత్ర నిర్వహించి, భజన పాటలు పాడుతూ, పాటలు ఆడుతూ, కోలాటాలు వేస్తూ పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు ఎల్లవేళలా పాడి పంటలతో సుఖశాంతులతో ఉండాలని ఆ గణనాథుడిని కోరి పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన దర్శకులకు ఆశీర్వదించాలని కోరుకున్నారు. వీడీసీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే 5 కిలోల లడ్డును వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో లడ్డును కోతుల్‌గాం గ్రామానికి చెందిన మల్లారెడ్డి రూ. 32.500లకు స్వాధీనం చేసుకున్నాడు. వారికి గ్రామం తరపున, వీడీసి కమిటీ తరపును ధన్యవాదాలు తెలిపారు.


లడ్డును వేలం పాటలో దక్కించుకున్న మల్లారెడ్డి